


# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number
TELTEL/2023/85680

సంపుటి : 3 | సంచిక : 307 | జులై 5 ఆదివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

సంప్రదించు అవకాశం...
9490056011,9603969335


# డీఐఈఓ అండతోనే ఫిజిక్స్ వాలా విద్యపిట్ నిర్వహణా..?

## నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఫిజిక్స్ వాలా విద్యపిట్ ప్రైవేట్ జూనియర్ కాలేజీలు..?

- డీఐఈఓ అండతోనే ఫిజిక్స్ వాలా విద్యపిట్ నిర్వహణా..?
- నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఫిజిక్స్ వాలా విద్యపిట్ ప్రైవేట్ జూనియర్ కాలేజీలు..?
- కోచింగ్ సెంటర్ పేరుతో ఇంటర్ తరగతుల నిర్వహణపై ప్రశ్నలు..

అధికారుల మౌనం ఎందుకు..?




**మన దునియా,హనుమకొండ:జులై 04 ప్రతినిధి:**

హనుమకొండ నగరంలో ఫిజిక్స్ వాలా విద్యపిట్ పేరిట నిర్వహిస్తున్న విద్యా కార్యక్రమాలపై పలు సందేహాలు, ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కోచింగ్ సెంటర్‌గా ప్రచారం చేసుకుంటూనే ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే దీనికి అవసరమైన అఫిలియేషన్, ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశంపై స్పష్టత లేకపోవడం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళనకు కారణమవుతోంది.ప్రతి విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే ఇంటర్మీడియట్ బోర్డు నుంచి అఫిలియేషన్ పొందిన తర్వాతే అడ్మిషన్లు చేపట్టాల్సి ఉంటుంది. కానీ అఫిలియేషన్ ప్రక్రియ పూర్తికాకముందే అడ్మిషన్లు

(మిగతా 2వ పేజీలో..)

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: మంత్రి సీతాక్క, ఎమ్మెల్యే భూపతి రెడ్డి

### నిజామాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

### రూ.6.56 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క, ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి శంకుస్థాపన

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి,మన దునియా:**

నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డితో కలిసి నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అధ్యక్షతన రూ.6.56 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పనుల్లో మార్కెట్ కమిటీ నిర్వహణ, ఆధునిక షెడ్ల నిర్మాణం, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అభివృద్ధి

(మిగతా 2వ పేజీలో..)



## టిఆర్ఎస్ పార్టీ పేరును మార్చాలంటూ ఈసీ ఆదేశాలు?

**మన దునియా,హైదరాబాద్:జులై 04**

కల్వకుంట్ల కవిత, స్థాపించిన తెలంగాణ రక్షణ సేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. టిఆర్ఎస్ పార్టీ పేరును మార్చాలం టూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది,అయితే, ఇదే పేరు తో గతంలో ఉన్న పార్టీల చరిత్ర, ప్రజల నుంచి వస్తున్న




(మిగతా 2వ పేజీలో..)

## సీఎం రేవంత్ రెడ్డి 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం!

**మన దునియా,హైదరాబాద్:జులై 04**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రం లోని రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తన రాజకీయ ప్రస్థానం లో ఒక ముఖ్యమైన మైలు రాయిని చేరుకున్నా రు. జడ్పీటీసి నుంచి ముఖ్యమంత్రి వరకు సాగిన తన రాజకీయ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. ఈరోజు నా జీవితంలో ప్రత్యేక అధ్యాయం అని సీఎం రేవంత్ రెడ్డి శనివారం సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగభరితమైన పోస్ట్ చేశారు. తన సుదీర్ఘ ప్రయాణాన్ని

(మిగతా 2వ పేజీలో..)



## అభివృద్దే ధ్యేయంగా కుప్పం పర్యటన: సీఎం చంద్రబాబు

**మన దునియా,చిత్తూరు జిల్లా:జులై 04**

చిత్తూరు జిల్లాలోని కుప్పం నియోజకవ ర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. ఈరోజు శనివారం కడపల్లెలోని సీఎం నివాసం వద్దకు అభిమానులు, కుప్పం స్థానికులు భారీగా చేరుకున్నా రు. వారందరినీ సీఎం ఆప్యాయంగా పలకరించారు. వివిధ సమస్యలపై స్థానికులు వినతి పత్రాలు అందించా రు. అనంతరం నల గంపల్లె గ్రామంలో నెట్‌జీరో విధానాన్ని అవలంభిస్తోన్న ఇళ్లను ముఖ్యమంత్రి సందర్శించారు.గ్రామంలోని రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థ, ఇండక్షన్ కుక్‌టాప్

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# సీఎం రేవంత్ రెడ్డి 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం!

(మొదటి పేజీ తరువాయి)

గుర్తుచేసుకుంటూ, భవిష్యత్తు కార్యాచ రణను ప్రజలతో పంచుకున్నారు. రెండు దశాబ్దాల క్రితం మిడ్జిల్‌లో రేవంత్ రెడ్డి'గా మొదలైన తన ప్రస్థానం, నేడు ప్రజల ఆదరాభిమా నాలతో 'రేవంతన్న గా వారి గుండెల్లో నిలిచిపోయిందని ఆయన పేర్కొన్నారు. ఈ అద్భుత ప్రయా ణం తన జీవితంలో ఒక ప్రత్యేక అధ్యాయమని అభివర్ణించారు. ఈ 20 ఏళ్ల కాలంలో ప్రతి సంఘర్షణలో, ప్రజల కోసం తాను చేసిన ప్రతి పోరాటం లో అండగా నిలిచిన ఆత్మీయులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు కార్యకర్త లకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో 'తెలంగాణ పునర్ని ర్మాణ శ్రామికుడి'గా, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే సేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. అన్నింటికీ మించి 'రేవంతన్నగా ప్రజల హృదయాల్లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటానని మాట ఇచ్చారు. ప్రస్తుతం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఈ పోస్ట్ సామాజిక మాధ్య మాల్లో వైరల్ అవుతోంది.

# టిఆర్ఎస్ పార్టీ పేరును మార్చాలంటూ ఈసీ ఆదేశాలు?

(మొదటి పేజీ తరువాయి)

అ భ్యంతరాలు, ఇతర సాంకేతిక కారణాల దృష్ట్యా ఈ పేరును అనుమ తించలేమ ని సీఈసీ లేఖలో పేర్కొంది. ఇప్పటికే ఉన్న గుర్తింపు పొం దిన పార్టీల పేర్లతో గందరగోళం ఏర్పడే అవకాశం ఉండటం తో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈసీ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, కవిత తదుపరి 15 రోజులలోపు తమ పార్టీకి మూడు ప్రత్యామ్నాయ పేర్లను సూచించా ల్సి ఉంటుంది. ఒకవేళ నిర్దేశించిన గడువులోగా కొత్త పేర్లను ప్రతిపాదిం చని పక్షంలో, కవిత దాఖలు చేసిన పార్టీ రిజిస్ట్రేషన్ దరఖా స్తును మూసివేస్తా మని ఈసీ స్పష్టం చేసింది. దీనితో కవిత, అనుచరులు, పార్టీ కార్యకర్తలు తదు పరి కార్యాచరణపై దృష్టి సారించారు. కొత్త పేర్ల ఎంపికపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉ న్నట్టు తెలుస్తుంది.

# 20 ఏళ్ల రేవంత్ రాజకీయ ప్రస్థానం.. శుభాకాంక్షలు చెప్పిన బండి సంజయ్

**మన దునియా,హైదరాబాద్:జులై 04**



ప్రజా జీవితంలో రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఇద్దరూ కూడా కష్టపడి పైకొచ్చినవారే అని అన్నారు. సీఎం రేవంత్ 6 గ్యారంటీలు అమలు చేయాలని కోరారు. ాx= పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని కేంద్ర మంత్రి విమర్శించారు. ఇదే జరిగితే తెలంగాణలో హిందువులే మైనారిటీలయ్యే ప్రమాదం ఉందన్నారు. మజ్లిస్‌తో కుమ్మక్కై హిందువుల ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. అధికారులకు ప్రభుత్వం సహకరించడం లేదని బండి సంజయ్ పేర్కొన్నారు..

# డీఐఈఓ అండతోనే ఫిజిక్స్ వాలా విద్యపిట్ నిర్వహణ..?

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుని తరగతులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజంగా అనుమతులు లేకపోతే ఇది నిబంధనలకు విరుద్ధమని విద్యార్థి సంఘాలు పేర్కొంటున్నాయి.

**కోచింగ్ సెంటర్ అయితే ఇంటర్ క్లాసులు ఎలా..?**

కోచింగ్ సెంటర్‌గా అనుమతి పొందిన సంస్థ ఇంటర్మీడియట్ విద్యను బోధించే హక్కు కలిగి ఉందా? లేక సంబంధిత జూనియర్ కాలేజీ అఫిలియేషన్ ఆధారంగానే తరగతులు నిర్వహిస్తున్నారా? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ అంశంలో స్పష్టత లేకపోవడం విమర్శలకు దారితీస్తోంది.

**డీఐఈఓ మౌనం ఎందుకు..?**

జిల్లాలో నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాల్సిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈఓ) ఇప్పటివరకు ఈ సంస్థపై ఎలాంటి చర్యలు తీసుకున్నారనే అంశం చర్చనీయాంశంగా మారింది. తనిఖీలు జరిగాయా? జరిగితే నివేదిక ఏమిటి? నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్న విషయంపై ఇప్పటివరకు అధికారిక సమాచారం వెలువడలేదు.

**ఇంటర్ బోర్డు నిర్లక్ష్యమేనా..?**

నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాల్సిన ఇంటర్మీడియట్ బోర్డు స్పందన కూడా ప్రశ్నార్థకంగా మారింది. అఫిలియేషన్ లేని సంస్థలపై చర్యలు తీసుకోకపోవడం వల్లే కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**అధికారులే సమాధానం చెప్పాలి**

ఫిజిక్స్ వాలా విద్యపిట్‌కు అన్ని అనుమతులు ఉన్నాయా? లేకుంటే ఏ ప్రాతిపదికన అడ్మిషన్లు, తరగతులు నిర్వహిస్తున్నారు? డీఐఈఓ కార్యాలయం ఈ అంశంపై ఎలాంటి తనిఖీలు నిర్వహించింది? నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే ఎలాంటి చర్యలు తీసుకోనుంది? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ అంశంపై అధికారులు వెంటనే స్పందించి, వాస్తవాలను ప్రజల ముందుంచాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

# మిగులు బడ్జెట్‌తో అప్పగిస్తే.. అప్పుల రాష్ట్రంగా మార్చారు: సీఎం రేవంత్ రెడ్డి

**మన దునియా,నాగర్‌కర్నూల్:జులై 04**




దొరలకు సమస్యలపై అవగాహన ఉండకపోవచ్చుని.. పేదల మధ్య పెరిగిన తనకు సమస్యలు తెలియవా? అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తట్ట పనికి, మట్టి పనికి మనమే కావాలి.. కానీ, పరిపాలనకు పాలమూరు బిడ్డలు పనికిరారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. భూమికి, విత్తనానికి మధ్య బంధం ఎలా ఉంటుందో.. పేదవాడికి, పాలన చేసేవాడికి మధ్య అదే బంధం ఉంటుందని పేర్కొన్నారు. అహంకారులకు బుద్ధి చెప్పాలా? వద్దా? అని ప్రశ్నించారు. గద్దర్ అన్నను గడీ ముందు నిలబెట్టినవారికి ఉరిశిక్ష వేసినా తక్కువే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రతినిధిగా 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని మిడ్జిల్‌లో శనివారం కృతజ్ఞత సభ జరిగింది. సభలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 'మిగులు బడ్జెట్‌తో అప్పగిస్తే.. అప్పుల రాష్ట్రంగా మార్చారు. పదేళ్లలో కేసీఆర్ కుటుంబంలో వారికే పదవులు వచ్చాయి. ప్రజాపాలన ఎందుకు పోవాలో ఎక్కడికక్కడ చర్చ పెట్టండి. రేషన్ కార్డులు, సన్నబియ్యం ఇచ్చినందుకు ప్రజాపాలన పోవాలా? ఉచిత కరెంట్ ఇచ్చినందుకు ప్రజాపాలన పోవాలా? గంజాయి, డ్రగ్స్‌ను నియంత్రించినందుకు ప్రజాపాలన పోవాలా?.. మీ దోపిడీకి అడ్డుకట్ట పడినందునే.. ప్రజాపాలన పోవాలని కోరుకుంటున్నారు. ప్రతిదాంట్లో కమీషన్లు తిన్నారు. బతుకమ్మ చీరల్లోనూ అవినీతికి పాల్పడ్డారు'..'కేసీఆర్ కుటుంబానికి ఆస్తులు పెరిగితే.. తెలంగాణకు అప్పులు మాత్రమే మిగిలాయి. కేసీఆర్ కుటుంబంలో అందరికీ ఫామ్‌హౌస్‌లు ఉన్నాయి. సమస్యలపై ప్రతిపక్ష నేత మాట్లాడరంట. అధికారం ఇస్తే దోచుకోవడానికి మాత్రం వస్తారట. వాళ్లు దోచుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రజలు ఆలోచించాలి. అరుంధతి సినిమాలో పశుపతిలా.. కేసీఆర్‌ను ఫామ్‌హౌస్‌లో బంధించాం. ఫామ్‌హౌస్ నుంచి కేసీఆర్ బయటికొచ్చే పరిస్థితి లేదు. బీఆర్ఎస్‌కు అధికారం అన్నది కలే. బీఆర్ఎస్‌కు గతం తప్ప భవిష్యత్ లేదు. మళ్లీ కాంగ్రెస్ రావాలి. రాహుల్ ప్రధాని కావాలి. రాహుల్‌ను ప్రధానిగా చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది' అని అన్నారు..

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: మంత్రి సీతాక్క, ఎమ్మెల్యే భూపతి రెడ్డి

కార్యక్రమాలు ఉన్నాయి. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది" అనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ రైతుల సంక్షేమంలో ఎక్కడా రాజీ పడటం లేదని అన్నారు. రైతు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేస్తూ, వారికి గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రజాప్రతినిధులు, రైతులు చేసిన ప్రతి వినతిని సానుకూలంగా పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజామాబాద్ జిల్లాపై ప్రత్యేక అభిమానం ఉందని, అందుకే జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రైతులు, కార్మికులు, సామాన్య ప్రజల సహకారంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించిన మంత్రి, ప్రజలు వాటిని నమ్మే పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి కూడా రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తేనని, రైతుల కష్టాలు ప్రత్యక్షంగా తెలిసిన నాయకత్వం రాష్ట్రాన్ని నడిపిస్తోందని చెప్పారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా ప్రభుత్వం విని పరిష్కరించడానికి సిద్ధంగా ఉందని, "మీకోసమే మేము ఉన్నాం" అనే భావనతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగంలో నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉండడం అభినందనీయమని కొనియాడారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ, మంత్రి సీతక్క రాకతో పాటు వానమ్మ కూడా రావడం రైతులకు శుభసూచకమని అన్నారు. గత పాలనలో వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్లను కూడా నియమించకుండా రైతాంగాన్ని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపడుతూ మార్కెట్ యార్డులను బలోపేతం చేస్తోందన్నారు. కార్మిక సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, వ్యవసాయ మార్కెట్లలో ఆధునిక వసతులు కల్పించి రైతులకు మరింత భరోసా కల్పిస్తామని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు అన్ని రకాల సౌకర్యాలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. రూ. 6.56 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తయితే నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మరింత ఆధునికంగా రూపుదిద్దుకుని రైతులకు మెరుగైన సేవలు అందిస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు, కార్మిక, సామాన్య ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు, నియోజకవర్గ, జిల్లా నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# పోలీస్ శాఖలో ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్!



**మన దునియా,హైదరాబాద్:జులై 04**

తెలంగాణలో నిరు ద్యోగ యువతకు రేవంత్ రెడ్డి సర్కార్ శుభవార్త తెలిపింది, రాష్ట్ర పోలీసు శాఖ లో వివిధ కేటగిరీల లో ఖాళీగా ఉన్న 5,000 పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం అధికారి కంగా అనుమతి ఇచ్చింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. పోలీసు శాఖలో ఉన్న ఖాళీలను సమీక్షించిన అనంతరం శాఖ అవసరాలు, సిబ్బంది కొరత, ఆర్థిక భారం వంటి అంశాలను పరిశీలిం చి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నియామకాలను తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు టీఎస్ఎల్‌పీఆర్‌బీ ద్వారా నిర్వహించా లని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ నియామక ప్రక్రియను వేగవం తంగా పూర్తి చేయా లని ప్రభుత్వం టీఎస్ఎల్‌పీఆర్‌బీని ఆదేశించింది. స్థానిక కేడర్‌ల వారీగా ఖాళీలు, రోస్టర్ పాయింట్లు, విద్యార్హ తలు, రిజర్వేషన్లకు సంబంధించిన పూర్తి వివరాలను హోం శాఖ, డీజీపీ కార్యాలయం రిక్రూట్‌మెంట్ బోర్డుకు వెంటనే అందజేయాలని సూచించింది. అన్ని వివరాలు అందిన వెంటనే టీఎస్ఎల్ పీఆర్‌బీ అధికారిక నోటిఫికేషన్ విడు దల చేసి.. నియా మక షెడ్యూల్‌ను ప్రకటించనుంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న వేలాది మంది అభ్య ర్థులకు త్వరలోనే దరఖాస్తు చేసుకునే అవకాశం లభించ నుంది.ఈ భారీ నియామక ప్రక్రియ తో తెలంగాణ పోలీసు శాఖలో సిబ్బంది కొరత కొంత మేర తీరనుం డగా.. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత కు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ప్రభుత్వం తీసు కున్న ఈ నిర్ణయం పోలీసు నియామ కాల కోసం ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అభ్యర్థు ల్లో కొత్త ఆశలను నింపింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇది నాలు గో నోటిఫికేషన్. 2015 చివరలో 9281 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ కాగా.. 2018లో 1217 మంది ఎస్సై పోస్టులు, 16285 మంది కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయింది. 2022లో 554 ఎస్సై పోస్టులతో పాటు 15644 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వచ్చింది. తాజాగా మరో 5 వేల పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

# మహిళలు సాధికారత వైపు అడుగులు వేయాలి

**నిరక్ష్యరాస్యతను రూపు మాపాలి.**

**వయోజన విద్యాశాఖ రాష్ట్ర సంచాలకులు ఏ శ్రీనివాస్ రెడ్డి**



**మన దునియా, జులై 04,మంచిర్యాల జిల్లా**

మహిళలు మహిళా సాధికారత వైపు అడుగులేయాలని వయోజన విద్యాశాఖ రాష్ట్ర సంచాలకులు ఏ శ్రీనివాసరెడ్డి అన్నారు. వయోజన విద్యాశాఖ జిల్లా ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల సఖి వారి సహకారంతో వంద రోజుల్లో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న శిక్షకులకు కుట్టు శిక్షణ పరీక్షను శనివారం స్థానిక సి ఈ ఆర్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం సభా కార్యక్రమాలు ఆయన మాట్లాడుతూ మహిళలు కొట్టు శిక్షణ నైపుణ్యాలను పెంచుకొని పూర్తిస్థాయిలో వినియోగం చేసుకోని ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు. మహిళలు చదువు నిర్లక్ష్యం చేయరా దని మధ్యలో మానేసిన చదువుకునేందుకు ఓపెన్ 10వ తరగతి ఓపెన్ ఇంటర్ ఓపెన్ డిగ్రీ లు పూర్తి చేసేందుకు ప్రయత్నించాలని ఆయన కోరారు. చదువుకున్న మహిళలు చదువురాని వారికి స్వచ్ఛందంగా విద్యను నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. అనంతరం పరీక్ష పత్రాలను విడుదల చేసారు. వయోజన విద్యాశాఖ నిజామాబాద్ జిల్లా డైరెక్టర్ పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో జిల్లా కలెక్టర్ మరియు అధికారుల సహకారంతో ఈ శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు 100 రోజులు విజయవంతంగా నడిచాయని వారు పేర్కొన్నారు. మహిళలను సాధికారత వైపు మళ్లించేందుకు కుట్టు శిక్షణ ఎంతగానో ఉపయోగపడు తుందని ఆయన తెలిపారు. మహిళల్లో నైపుణ్యాలను పెంపొందించేకు నేందుకు శిక్షణ కార్యక్రమాలను వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపడుతు న్నామని మంచిర్యాల ప్రాజెక్టు ఆఫీసర్ ఎం. శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమా నికి సఖి క్లబ్ అడ్మినిస్ట్రేటర్, డిఆర్పి బండ శాంకరి, సుమన్ లు అధ్యక్షత వహించగా కుట్టు శిక్షణ కేంద్రం కో ఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక, ఆర్గనైజర్ ఉప్పులేటి నరేష్, శిక్షకురాలు ఉప్పులేటి శారద తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ఛాంబర్ ఫోరం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వంగపల్లి సర్పంచ్ నాకిర్త రాజు ఎన్నిక






**మన దునియా, కమలాపూర్:**

కమలాపూర్ మండలంలోని వంగపల్లి గ్రామ సర్పంచ్ నాకిర్త రాజు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ఛాంబర్ ఫోరం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.గ్రామాభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నాకిర్త రాజు తెలిపారు. సర్పంచుల హక్కుల పరిరక్షణతో పాటు గ్రామ పంచాయతీల అభివృద్ధికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు.సర్పంచ్ నాకిర్త రాజు ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుమ కులస్తులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, వంగపల్లి ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. గ్రామంలో ఐక్యత, సామాజిక చైతన్యం పెంపొందించే కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు.

# ఎస్ ఐ ఆర్ సమగ్ర సవరణ వినియోగించుకున్న ఓటర్లు







**మన దునియా, జులై 04,మంచిర్యాల జిల్లా**


మంచిర్యాల జిల్లాలోని మందమర్రి పట్టణంలో గల పదవ వార్డులోని 46వ బూతులు ఓటర్లకు ఎస్ ఐ ఆర్. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముగించారు. చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు అలాగే గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మందమర్రి పట్టణంలో ఓటరుకు సమన్వయంగా అధికారులు ఇచ్చిన పత్రాలను ఎలా పూజించాలో వారు వివరిస్తూ ఇంటింటికి తిరుగుతూ ఓటర్కు అర్థమయ్యేలా వివరిస్తూ పత్రాలను అందజేశారు. ఎవరైనా మిస్ అయితే ఆన్లైన్లో ఓటు హక్కు అప్లై చేసుకునే అవకాశం కూడా ఉందని దానిని పోటు రాని ప్రతి ఒక్క వ్యక్తి నమోదు చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని వారు వివరించారు. జులై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు అధికారుల వద్దకు వచ్చి వారి సలహాల మేరకు దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. ఎస్ ఐ ఆర్. సమగ్ర సర్వే పైన ఎవరు అపోహాలు పెట్టుకోవద్దని ఏమన్నా డౌట్స్ ఉంటే అధికారుల వద్దకు వచ్చి సలహాలు సూచనలు తీసుకోవాల్సిందిగా వారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ కాంగ్రెస్ మహిళా టౌన్ ప్రెసిడెంట్ గడ్డం రజిని ఎండి. శమీమా లక్ష్మి అలాగే వార్డు సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు అండగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**కమలాపూర్, మన దునియా ప్రతినిధి**



కార్యకర్త తక్షణ చికిత్స, కోసం రెండు లక్షల ఎల్ ఓ సి మంజూరుహనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త తాటికంటి సరిత (భర్త రమేష్) తీవ్రమైన గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని లో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులకు అవసరమైన నిధులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్న వారి కుటుంబం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను ఆశ్రయించింది.విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన ఆయన, ముఖ్యమంత్రి కార్యాలయంతో సంప్రదించి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి తక్షణ చికిత్స కోసం రూ.2 లక్షల ఎల్‌వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు అయ్యేలా చర్యలు తీసుకున్నారు.పదవులు ఉన్నా లేకున్నా ప్రజల్లోనే ఉంటూ, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం బల్మూరి వెంకట్ ప్రత్యేకతగా స్థానిక నాయకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆయన చూపుతున్న చొరవకు ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.అత్యంత క్లిష్ట సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచి చికిత్సకు సహాయం అందించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు బాధిత కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, స్థానిక పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.8785/CMRF-LOC/2026, Dated:04-07-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI DR. VENKAT NARSING RAO BALMOOR, Hon'ble MLC - GOVT WHIP, dt.:02-07-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of THATIKANTI SARITHA, W/O RAMESH, 4-93,VENKATESHWARLAPALLY, HANUMAKONDA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.**2,00,000/-** (**Rupees Two Lakh Only**) to undergo medical stabilisation with pericardiocentsis.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,
(Vemula Srinivasulu)

Copy to:
SRI DR. VENKAT NARSING RAO BALMOOR,
Hon'ble MLC - GOVT WHIP

Copy to:
THATIKANTI SARITHA,
W/O RAMESH,
4-93,VENKATESHWARLAPALLY, HANUMAKONDA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

## కోర్టు నూతన భవనాన్ని పరిశీలించిన డీఎల్ఎస్ఏ చైర్మన్ నిర్మల

**మన దునియా,, జూలై 4, మంచిర్యాల జిల్లా**



మందమర్రిలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నూతన కోర్టు భవనాన్ని శనివారం గౌరవ జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి, జిల్లా న్యాయ సేవా సంస్థ (డి ఎల్ ఎస్ ఏ) చైర్మన్ శ్రీమతి నిర్మల సందర్శించారు. ఈ సందర్భంగా భవనంలోని వివిధ విభాగాలను పరిశీలించి, ప్రారంభానికి ముందుగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. న్యాయవాదులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య, సీనియర్ న్యాయవాదులు సందని, సుంకర భుజంగరావు, మేకల రాజన్న, ఆర్.ఆర్. రాములు, సత్తన్న, మధుకర్, శేఖర్, ఆంజనేయులు, సదయ్య, రమణ, కిన్నెర్ల శ్రీనివాస్, రంజిత్ గౌడ్, కట్ల శ్రీనివాస్, అయిల్లా లక్ష్మణ్‌తో పాటు మందమర్రి మండలానికి చెందిన న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# టూవీలర్ మెకానిక్ డే వేడుకలు నిర్వహణ

**కమలాపూర్‌లో సీఐ నవీన్ యాదవ్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ**

**మన దునియా -- కమలాపూర్,**



కమలాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ వెంకటేశ్వర టూవీలర్ మెకానిక్ సంఘం ఆధ్వర్యంలో టూవీలర్ మెకానిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ నవీన్ యాదవ్ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాహనదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న టూవీలర్ మెకానిక్‌ల సేవలను గుర్తిస్తూ ఈ వేడుకలను నిర్వహించినట్లు సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న సీఐ నవీన్ యాదవ్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని, రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని వివరించారు. సమాజంలో టూవీలర్ మెకానిక్‌ల పాత్ర ఎంతో కీలకమైందని, వారి సేవలు రవాణా వ్యవస్థకు వెన్నెముకలాంటివని ఆయన పేర్కొన్నారు. అనంతరం మెకానిక్‌లు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకొని, వృత్తి అభివృద్ధి, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మధు, మెకానిక్ సంఘం సభ్యులు, స్థానిక ప్రముఖులు, వాహనదారులు పాల్గొన్నారు.

వినియో గం, టెర్రస్ గార్డెనింగ్, వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను ముఖ్యమంత్రి పరిశీలించారు. నలగంపల్లి నమూ నాను కేస్ స్టడీగా తీసుకుని కుప్పం వ్యాప్తంగా నెట్‌జీరో విధానాన్ని విస్తరిం చాలని అధికారుల ను ఆదేశించారు. రాయలసీమలో లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఇందులో ప్రైవేట్ రంగం వాటా రూ"60 వేల కోట్లు కాగా ప్రభుత్వం రూ" 40 వేల కోట్ల పెట్టు బడి పెడుతున్నట్లు చెప్పారు. కుప్పం నియోజక వర్గంలో రెండో రోజు పర్యటించిన చంద్రబాబు,రూ" 117 కోట్లతో అధునాతన బస్ స్టేషన్, డిపో, నిర్మాణాలకు శంకు స్థాపన చేశారు. కుప్పం చరిత్ర మార్చే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ అభి వృద్ధి కార్యక్రమాలు స్వర్ణ కుప్పానికి నాంది పలుకుతా యన్నారు. సర్క్యులర్ ఎకాన మీని గ్రామస్థాయిలో అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నలగంపల్లి అను సరిస్తున్న విధానం రాష్ట్రానికి ఆదర్శం గా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు

## విద్యార్థుల నమోదు, విద్యా ప్రమాణాల పెంపుపై ప్రధానోపాధ్యాయులకు దిశానిర్దేశం..

**మన దునియా,ధర్మసాగర్:జూలై 04**

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ధర్మసాగర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం శనివారం డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం టీచింగ్ లెర్నింగ్ సెంటర్ (టాజ) భవనంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె.బి. ధర్మ ప్రకాశ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జూన్ 26 నుంచి ఇప్పటివరకు అన్ని పాఠశాలల్లో చేపట్టిన విద్యార్థుల కొత్త ప్రవేశాలు, పాత విద్యార్థుల కొనసాగింపు కార్యక్రమాలను పాఠశాలల వారీ గణాంకాలతో సమీక్షించారు. ప్రతి అర్హ విద్యార్థి పాఠశాలలో చేరేలా, ఇప్పటికే చేరిన విద్యార్థులు మధ్యలో చదువు మానకుండా కొనసాగించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అలాగే విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం తెలంగాణ విద్యా ప్రవేశ్ స్కూల్ ప్రిపరేషన్ మాడ్యూల్ అమలుపై సమగ్ర అవగాహన కల్పించారు. జూలై 18 నుంచి ఆగస్టు 28 వరకు మొత్తం 60 బోధనా పీరియడ్ల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో అక్షరాస్యత , సంఖ్యాజ్ఞానం , కనీస అభ్యాస స్థాయిలు బోధన–అభ్యసన సామగ్రి సమర్థ వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగ లక్ష్యాల సాధనకు పాఠశాల స్థాయిలో కార్యాచరణ రూపొందించి, ప్రతి విద్యార్థి పునాది విద్యా నైపుణ్యాలను మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలల సిబ్బంది వివరాలను తాజా పరిస్థితులకు అనుగుణంగా సవరించి, నిర్దేశిత నమూనాలో సిద్ధం చేసుకోవాలని ,ఈ సమావేశంలో మండల రిసోర్స్ సెంటర్ సిబ్బంది, స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యార్థుల నమోదు, విద్యా ప్రమాణాల పెంపుపై ప్రధానోపాధ్యాయులకు దిశానిర్దేశం..

**మన దునియా,ధర్మసాగర్:జూలై 04**

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ధర్మసాగర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం శనివారం డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం టీచింగ్ లెర్నింగ్ సెంటర్ (టాజ) భవనంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె.బి. ధర్మ ప్రకాశ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జూన్ 26 నుంచి ఇప్పటివరకు అన్ని పాఠశాలల్లో చేపట్టిన విద్యార్థుల కొత్త ప్రవేశాలు, పాత విద్యార్థుల కొనసాగింపు కార్యక్రమాలను పాఠశాలల వారీ గణాంకాలతో సమీక్షించారు. ప్రతి అర్హ విద్యార్థి పాఠశాలలో చేరేలా, ఇప్పటికే చేరిన విద్యార్థులు మధ్యలో చదువు మానకుండా కొనసాగించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అలాగే విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం తెలంగాణ విద్యా ప్రవేశ్ స్కూల్ ప్రిపరేషన్ మాడ్యూల్ అమలుపై సమగ్ర అవగాహన కల్పించారు. జూలై 18 నుంచి ఆగస్టు 28 వరకు మొత్తం 60 బోధనా పీరియడ్ల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో అక్షరాస్యత , సంఖ్యాజ్ఞానం , కనీస అభ్యాస స్థాయిలు బోధన–అభ్యసన సామగ్రి సమర్థ వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగ లక్ష్యాల సాధనకు పాఠశాల స్థాయిలో కార్యాచరణ రూపొందించి, ప్రతి విద్యార్థి పునాది విద్యా



నైపుణ్యాలను మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలల సిబ్బంది వివరాలను తాజా పరిస్థితులకు అనుగుణంగా సవరించి, నిర్దేశిత నమూనాలో సిద్ధం చేసుకోవాలని ,ఈ సమావేశంలో మండల రిసోర్స్ సెంటర్ సిబ్బంది, స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కుటుంబం అంతా కలిసి చోరీలు.. ముఠా ఆట కట్టించిన పోలీసులు







**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మన దునియా:**

బస్టాండ్‌లో రద్దీగా ఉండే సమయాల్లో చోరీలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు అందరు ఒకే కుటుంబానికి చెందిన వారని తెలిపారు.

నిజామాబాద్ జిల్లా

**కుటుంబం అంతా కలిసి చోరీలు.. ముఠా ఆట కట్టించినపోలీసులు**

బస్టాండ్‌లో రద్దీగా ఉండే సమయాల్లో చోరీలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు అందరు ఒకే కుటుంబానికి చెందిన వారని తెలిపారు.

నిజామాబాద్ బస్టాండ్?లో రద్దీని ఆసరాగా చేసుకుని.. వృద్ధ మహిళలను టార్గెట్? చేస్తారు.. అనంతరం గప్?చుప్?గా బంగారం చోరీ చేసి మాయమవుతారు.. ఆయా జిల్లాల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న కుటుంబ సభ్యులతో కూడిన అంతర్?జిల్లా ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఏసీపీ ప్రకాశ్? యాదవ్? వివరాలు వెల్లడించారు.

**ఆరుగురు సభ్యులతో కూడిన ముఠా..**

ఆరుగురు కుటుంబ సభ్యులో కూడిన ఓ ముఠా చోరీలనే వృత్తిగా ఎంచుకుంది. ఇందులో భాగంగా ఖతీజా బేగం (67) తన కుటుంబసభ్యులు నజ్మా బేగం, షేక్? అన్జద్?, తహేరా, అబ్దుల్? జుబైర్?, షేక్? వసీం అహ్మద్?లతో ముఠాగా ఏర్పడ్డారు. వీరు బ?స్టాండ్?లలో రద్దీగా ఉండే సమయాల్లో, బస్సులు ఎక్కే వయసు పైబడిన మహిళలను లక్ష్యంగా చేసుకుని.. వారి మెడల్లోని బంగారు గొలుసులు కత్తిరించడం, బ్యాగుల నుండి నగదు, నగలు దొంగిలించడం చేసేవారు. తాజాగా గతనెల 17న నవీపేట్ బస్టాండ్‌లో వంకర విజయలక్ష్మి (76) అనే వృద్ధురాలు బస్సు ఎక్కుతుండగా.. ఆమె మెడలోని బంగారు గుండ్ల తాడును కత్తిరించి ఎర్టిగా కారులో భైంసాకు పరారయ్యారు.

నవీపేట్? పోలీసుల ఆధ్వర్యంలో..

ఈ ముఠా దొంగిలించిన సొత్తును విక్రయించే క్రమంలో నిజామాబాద్? వస్తుండగా.. నవీపేట్? ఎస్సై శ్రీకాంత్? ఆధ్వర్యంలో సిబ్బంది దాడిచేసి పట్టుకున్నారు. గతంలో నిజామాబాద్ నందిపేట బస్టాండ్లలో కూడా బంగారు గాజులు, నెక్లెస్, పుస్తెలతాడులను దొంగిలించినట్లు నిందితులు ఒప్పుకున్నారు. ఈ ముఠాపై నవీపేట్, నిజామాబాద్ టౌన్–1, నందిపేట పోలీస్ స్టేషన్లలో మొత్తం 5 కేసులు (2025, 2026 లలో) నమోదయ్యాయి. వీరి వద్ద నుంచి రూ.10లక్షల విలువైన బంగారు ఆభరణాలు, ఎర్టీగా కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏసీపీ ప్రకాష్ యాదవ్ ఆధ్వర్యంలో నార్త్ రూరల్ సర్కిల్ ఇన్?స్పెక్టర్? శ్రీనివాస్, ఎస్సై శ్రీకాంత్, ఏఎస్సై గఫార్, హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్, కానిస్టేబుళ్లు రాజారెడ్డి, రాకేశ్, సర్దార్ సింగ్, శ్రీకాంత్ గౌడ్, దత్తాత్రేగౌడ్, సీడీఆర్? సెల్ టీం (సాగర్, శ్రీనివాస్, సందీప్, నాగరాజు, రాకేశ్, లలిత, ప్రవళిక) ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ముఠాను పట్టుకున్న పోలీసులను సీపీ సాయిచైతన్య అభినందించారు.

# సీడ్ కంపెనీల ఇష్టారాజ్యం..
# అమాంతంగా రేట్లు పెంచిన కంపెనీలు

**ఏడు వెరైటీలకే బోనస్ ప్రకటనతో సన్నాలకు డిమాండు**

**10 కిలోల బ్యాగుపై రూ.150 నుంచి- 200 వరకు బాదుడు**

**సర్కారు కంట్రోల్ లేకపోవడంతో నష్టపోతున్న రైతులు**

**మన దునియా,హైదరాబాద్:జులై 04**

రాష్ట్ర ప్రభుత్వం ఏడు రకాల సన్నాలకు మాత్రమే బోనస్ చెల్లిస్తామని ప్రకటించడంతో ఆ విత్తనాలకు మార్కెట్లో ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ఇదే అదునుగా సీడ్ కంపెనీలు సదరు వెరైటీల రేట్లను అమాంతం పెంచేశాయి. దీనికి ఇటీవల ఇంధన ధరలతో పాటు ఆ మేరకు ట్రాన్స్పోర్టు చార్జీలు పెరగడాన్ని సాకుగా చూపుతున్నాయి. పత్తి విత్తనాల మాదిరిగా వరి విత్తనాలపై సర్కారు కంట్రోల్ లేకపోవడంతో సీడ్ కంపెనీలు ఇష్టారాజ్యంగా రేట్లు పెంచి రైతులను దోచుకుంటున్నాయి.




**ఒక్కో బ్యాగుపై రూ.200 వరకు హైక్**

విత్తన కంపెనీలు ఒక్కో బ్యాగుపై రూ.150 నుంచి రూ.200 వరకు పెంచడంతో రైతులపై భారం పడుతోంది. సన్న ధాన్యం సీడ్ 10 కిలోల బ్యాగును గత ఏడాది రూ.900కు అమ్మగా, అదే బ్యాగును ఇప్పుడు రూ.1,050 నుంచి రూ.1,100 వరకు విక్రయిస్తున్నారు. మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న ఓ కంపెనీ వెరైటీ10 కేజీలకు ఎమ్మార్పీ రూ.1,510 ఉండగా, డీలర్లు రైతులకు రూ.1,200 నుంచి రూ.1,250 వరకు అమ్ముతున్నారు.మార్కెట్లో పోటీ కారణంగా కొందరు వ్యాపారులు రూ.50 నుంచి రూ.100 వరకు రేటు తగ్గించి అమ్ముతామంటే అందుకు కంపెనీ ఒప్పుకోవడం లేదని, రూ.1,200 కంటే తక్కువ రేటుకు విక్రయించడానికి వీల్లేదంటూ డీలర్లపై ఒత్తిడి తీసుకొస్తున్నట్టు సమాచారం. ఇదే సీడ్ను నిరుడు రూ.950 నుంచి రూ.వెయ్యి లోపు అమ్మినట్లు డీలర్లు చెబుతున్నారు. ఇలా కంపెనీలు ఒక్కసారిగా రేట్లు హైక్ చేయడంతో రైతులు నష్టపోతున్నారు.

**జైశ్రీరామ్, తెలంగాణ సోనకు డిమాండ్**

ప్రభుత్వం సూచించిన వాటిలో బీపీటీ--5204, ఆర్ఎన్ఆర్--15048, హెచ్ఎంటీ -సోన, జైశ్రీరామ్, కేఎన్ఎం-1638, కేఎన్ఎం-7715, డబ్ల్యూజీఎల్--44 వెరైటీలు ఉన్నాయి. అయితే రైతులు ఎక్కువగా జైశ్రీరామ్, తెలంగాణ సోన వంటి రకాలకు మొగ్గు చూపుతున్నారు. సన్నాలకు చీడపీడలు ఎక్కువగా ఆశించే అవకాశాలు ఉండడంతో దిగుబడి తగ్గి పెట్టుబడి ఎక్కువ అవుతుందనే భయం ఉన్నప్పటికీ అనివార్యంగా సాగుకు సిద్ధమవుతున్నారు.బీపీటీ పంట కాలం 150 రోజులు కాగా, జైశ్రీరామ్ 130 రోజులు, తెలంగాణ సోన 110 నుంచి 120 రోజులు మాత్రమే. పై రెండు వెరైటీల పంట కాలం తక్కువ కావడంతో అత్యధిక విస్తీర్ణంలో సాగయ్యే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. అలాగే ఈ ఏడాది ఎల్నినో ఎఫెక్ట్తో వర్షాలు సాధారణ స్థాయి కంటే తక్కువగా కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించడం తెలిసిందే. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతులు స్వల్పకాలిక రకాలకే ఇంట్రెస్ట్ చూపుతున్నారు. అలాగే మార్కెట్లో జైశ్రీరామ్, తెలంగాణ సోన వంటి రకాలకు మంచి డిమాండ్ ఉంది. వ్యాపారులు, మిల్లర్లు నిరుడు పోటాపోటీగా ఈ వెరైటీలను కొనుగోలు చేశారు. క్వింటాల్కు రూ.3 వేల నుంచి రూ.3,200 వరకు చెల్లించారు. దీంతో రైతులు పండించిన పంటలో కొంత తిండికి దాచుకోగా, మిగిలిన వడ్లను మార్కెట్లో అమ్ముకున్నా గిట్టుబాటు అవుతుందని భావిస్తున్నారు.

**జిల్లాలో 1.60 లక్షల ఎకరాల్లో సాగు**

వానాకాలం సీజన్లో మంచిర్యాల జిల్లాలో 1.60 లక్షల ఎకరాల్లో వరి పంట సాగువుతుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. ప్రభుత్వం ఏడు రకాలకు మాత్రమే బోనస్ ప్రకటించడంతో ఈసారి దాదాపు 90 శాతం దాకా సన్నాలు వేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇందుకు అవసరమైన విత్తనాలు డీలర్ల దగ్గర అందుబాటులో ఉన్నాయని అంటున్నారు. సన్నాలను ప్రోత్సహించడంలో భాగంగా ప్రభుత్వం గత నెల 23 నుంచి 30 వరకు రైతు వేదికల్లో సీడ్ మేళాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ డీలర్ల ద్వారా విత్తనాలను విక్రయించారు. కానీ, ఈ మేళాలకు రైతుల నుంచి ఆశించిన స్పందన రాలేదు. గతంలో మాదిరిగానే డీలర్ల దగ్గరికే వెళ్లి విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో సాగు విస్తీర్ణానికి అవసరమైన విత్తనాలు డీలర్ల దగ్గర అందుబాటులో ఉన్నాయని డీఏవో సురేఖ తెలిపారు.

# దొంగతనం కేసు ఛేదించిన షాద్‌నగర్ పోలీసులు





**ప్రధాన నిందితుడు అరెస్ట్..**

**14 తులాల బంగారం, ఐఫోన్-17 ఎయిర్ స్వాధీనం**

**మన దునియా,షాద్‌నగర్:జులై 04**

షాద్‌నగర్ పరిధిలో ఇటీవల జరిగిన ఇంటి దొంగతనం కేసును పోలీసులు ఛేదించి ప్రధాన నిందితుడిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి సుమారు 14 తులాల బంగారు ఆభరణాలు మరియు ఐఫోన్-17 ఎయిర్ మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.పోలీసుల వివరాల ప్రకారం.. జూన్ 22 రాత్రి సాయిబాలాజీ టౌన్‌షిప్‌లోని యెన్నం వీరేందర్ రెడ్డి ఇంటి తాళాలు పగులగొట్టి దుండగులు 18 తులాల బంగారం, వెండి ఆభరణాలను దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడు మొహమ్మద్ సోహెల్ ఖురేషి (26)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. దొంగిలించిన ఆస్తిని ఇద్దరు నిందితులు పంచుకున్నట్లు, తన వాటాగా వచ్చిన రెండు బంగారు ఉంగరాలను విక్రయించి వచ్చిన డబ్బులో రూ.76 వేలతో హైదరాబాద్ కోటి జగదీష్ మార్కెట్‌లో ఐఫోన్-17 ఎయిర్ కొనుగోలు చేసినట్లు వెల్లడించాడు. నిందితుడి వద్ద నుంచి మూడు తులాల బంగారు గొలుసు, మూడు బంగారు నెక్లెస్‌లు (8.5 తులాలు), ఐదు జతల బంగారు చెవిపోగులు (2.5 తులాలు), ఐఫోన్-17 ఎయిర్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. జూలై 4న బంగారు ఆభరణాలను విక్రయించేందుకు వస్తుండగా షాద్‌నగర్ క్రైమ్ టీం, సీసీఎస్ ఫ్యూచర్ సిటీ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దర్యాప్తులో కీలక పాత్ర పోషించిన ఎస్ఐలు ఆర్. శ్రీకాంత్ నాయక్, శివరెడ్డి, షాద్‌నగర్ క్రైమ్ టీం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ రవీంద్ర నాయక్, కానిస్టేబుళ్లు కరుణాకర్, సంతోష్, జాకీర్, మోహన్ లాల్, రాజు, రఫీతో పాటు సీసీఎస్ ఫ్యూచర్ సిటీ పోలీసు సిబ్బంది ప్రవీణ్, రాజుల సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. వారి ప్రతిభను గుర్తించి తగిన రివార్డులు అందజేయనున్నట్లు డీసీపీ వెల్లడించారు..

## “ఎన్నిసార్లు చెప్పినా స్పందన లేదు... శ్రీనివాస కాలనీ రోడ్ల దుస్థితిపై మున్సిపాలిటీ నిర్లక్ష్యం!”

**మన దునియా,ములుగు :జులై 04**

ములుగు పట్టణంలోని శ్రీనివాస కాలనీ ప్రజలు ఏళ్లుగా రోడ్ల సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాలు అందజేసినా, మౌఖికంగా ఫిర్యాదులు చేసినా సమస్య యథాతథంగానే ఉందని చెబుతున్నారు. వర్షం పడితే రోడ్లు పూర్తిగా బురదమయంగా మారి నడవడానికి కూడా వీలు లేకుండా పోతోందని, ఎండాకాలంలో దుమ్ముతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు అంటున్నారు. గుంతలతో నిండిన రోడ్లపై ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని, అత్యవసర సమయంలో అంబులెన్స్‌లు, ఇతర వాహనాలు కూడా కాలనీలోకి రావడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొంటున్నారు.పట్టణ అభివృద్ధి పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నప్పటికీ, ప్రాథమిక అవసరమైన రోడ్ల నిర్మాణానికే నోచుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కమిషనర్ స్పందించకపోవడం వెనుక కారణమేంటని ప్రశ్నిస్తున్నారు. ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి శ్రీనివాస కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తారా? లేక ప్రజల గోడు మరోసారి గాలికే పరిమితమవుతుందా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.



## పేకాట స్థావరంపై చీతా ఫోర్స్ మెరుపు దాడి

**10 మంది అరెస్ట్**

**రూ.58,490 నగదు, 10 సెల్ఫోన్లు, 5 మోటార్సైకిళ్లు స్వాధీనం**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నూత్ పల్లి గ్రామంలో పేకాట స్థావరంపై చీతా ఫోర్స్ మెరుపు దాడి నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీతా ఫోర్స్ బృందం చట్టవ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనలో భాగంగా శనివారం నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నూత్పల్లి గ్రామం సమీపంలోని ఓ గెస్ట్ హౌస్పై విశ్వసనీయ సమాచారంతో ఆకస్మిక దాడి నిర్వహించింది. ఈ దాడిలో గెస్ట్ హౌస్లో పేకాట ఆడుతున్న 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.58,490 నగదు, 10 సెల్ఫోన్లు, 5 మోటార్సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నేరస్తులు, స్వాధీనం చేసుకున్న నగదు, సెల్ఫోన్లు, వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నందిపేట్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పేకాట, జూదం, గుట్కా, మత్తు పదార్థాల విక్రయాలు, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు వంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్కు లేదా పోలీస్ శాఖకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు..



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## పరవళ్ళు తొక్కుతున్న తెలంగాణ నయాగరా ..బొగత జలపాతానికి పెరిగిన పర్యాటకుల రద్దీ!






**మన దునియా ,వాజేడు ,జూలై 4**

గత కొన్ని రోజులుగా కురుస్తున్న తొలకరి వర్షాలు ఎగువన ఉన్న ఛత్తీస్గడ్ రాష్ట్రం నుండి వస్తున్న భారీగా వరద నీరుతో ములుగు జిల్లాలోని చీకుపల్లి గ్రామంలోని అటవీ ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన బొగత జలపాతం జలకలను సంతరించుకుంది దాదాపు 8 నెలల పాటు నీరు లేక వెల వెల బోయిన ఈ జలపాతం ప్రస్తుతం ఎగిసి పడుతున్న నీటి పాయలతో పర్యాటకులకు మంత్రముగ్ధులను చేస్తుంది

కనువిందు చేస్తున్న ప్రకృతి అందాలు

దట్టమైన నల్లమల అడవులు ఎత్తయిన కొండల మధ్య సుమారు 30 అడుగుల ఎత్తు నుండి జాలువారుతున్న శ్వేత వర్ణ జలదారులు పర్యాటకులకు సరికొత్త అనుభూతిని ఇస్తున్నాయి తెలంగాణ నయాగరా-గా పిలువబడే ఈ జలపాతం ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వీకెండ్ కావడంతో హైదరాబాదు మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుండి పర్యాటకులు భారీగా తరలి వచ్చే అవకాశం ఉందని పర్యాటక శాఖ మరియు అటవీ శాఖ జాగ్రత్త తీసుకోవాలని గతంలో భారీ వర్షాల కారణంగా భద్రత కారణాల దృశ్య ఈ జలపాతాన్ని తాత్కాలికంగా మూసివేసిన దాఖలాలు ఉండటంతో ఈసారి అటవీశాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు జలపాతం వద్ద పర్యాటకులు ప్రమాదాల బారిన పడకుండా రక్షణ కంచెలను ఏర్పాటు చేశారు లోతైన ప్రాంతంలోకి ఎవరిని వెళ్లకుండా గైడ్లన్లను సిబ్బందిని నియమించారు జలపాతాన్ని సందర్శించే పర్యాటకులు స్థానిక అధికారులు మరియు అటవీశాఖ సూచించిన భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున నీటిలోకి దిగవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు గతంలో సరదాల కోసం సెల్ఫీల కోసం దిగి మరణించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అటవీ శాఖ పర్యాటక శాఖ వారు హెచ్చరిస్తున్నారు






# పరవళ్ళు తొక్కుతున్న తెలంగాణ నయాగరా ..బొగత జలపాతానికి పెరిగిన పర్యాటకుల రద్దీ!

**మన దునియా ,వాజేడు ,జూలై 4**

గత కొన్ని రోజులుగా కురుస్తున్న తొలకరి వర్షాలు ఎగువన ఉన్న ఛత్తీస్గడ్ రాష్ట్రం నుండి వస్తున్న భారీగా వరద నీరుతో ములుగు జిల్లాలోని చీకుపల్లి గ్రామంలోని అటవీ ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన బొగత జలపాతం జలకలను సంతరించుకుంది దాదాపు 8 నెలల పాటు నీరు లేక వెల వెల బోయిన ఈ జలపాతం ప్రస్తుతం ఎగిసి పడుతున్న నీటి పాయలతో పర్యాటకులకు మంత్రముగ్ధులను చేస్తుంది

**కనువిందు చేస్తున్న ప్రకృతి అందాలు**

దట్టమైన నల్లమల అడవులు ఎత్తయిన కొండల మధ్య సుమారు 30 అడుగుల ఎత్తు నుండి జాలువారుతున్న శ్వేత వర్ణ జలదారులు పర్యాటకులకు సరికొత్త అనుభూతిని ఇస్తున్నాయి తెలంగాణ నయాగరా-గా పిలువబడే ఈ జలపాతం ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వీకెండ్ కావడంతో హైదరాబాదు మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుండి పర్యాటకులు భారీగా తరలి వచ్చే అవకాశం ఉందని పర్యాటక శాఖ మరియు అటవీ శాఖ జాగ్రత్త తీసుకోవాలని గతంలో భారీ వర్షాల కారణంగా భద్రత కారణాల దృశ్య ఈ జలపాతాన్ని తాత్కాలికంగా మూసివేసిన దాఖలాలు ఉండటంతో ఈసారి అటవీశాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు జలపాతం వద్ద పర్యాటకులు ప్రమాదాల బారిన పడకుండా రక్షణ కంచెలను ఏర్పాటు





చేశారు లోతైన ప్రాంతంలోకి ఎవరిని వెళ్లకుండా గైడ్లన్లను సిబ్బందిని నియమించారు జలపాతాన్ని సందర్శించే పర్యాటకులు స్థానిక అధికారులు మరియు అటవీశాఖ సూచించిన భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున నీటిలోకి దిగవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు గతంలో సరదాల కోసం సెల్ఫీల కోసం దిగి మరణించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అటవీ శాఖ పర్యాటక శాఖ వారు హెచ్చరిస్తున్నారు


# నేరాల నియంత్రణకు కృషి చేయాలి



















**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మన దునియా:**

డీఐజీ భాస్కరన్ నేరాల నియంత్రణ కోసం కృషి చేయాలని.. నిఘా వ్యవస్థను పటిష్టపర్చాలని బాసర జోన్?--2 డీఐజీ భాస్కరన్? అన్నారు. నేరాల నియంత్రణ కోసం కృషి చేయాలని..నిఘా వ్యవస్థను పటిష్టపర్చాలని బాసర జోన్?--2 డీఐజీ భాస్కరన్ అన్నారు. నగరంలోని సీపీ కార్యాలయంలో నిజామాబాద్, జిల్లా నిర్మల్, ఆదిలాబాద్ జగిత్యాల జిల్లాస్థాయి అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.

అన్ని అంశాలపై..

డీఐజీ మాట్లాడుతూ.. జిల్లాల శాంతిభద్రతల పరిస్థితి, నేర నియంత్రణ, ప్రజలకు అందుతున్న పోలీసు సేవలు, పెండింగ్ కేసుల దర్యాప్తుపై వివరాలు తెలుసుకున్నారు. మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మాదక ద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. జిల్లా వారీగా నమోదవుతున్న నేరాల తీరు, వాటి విచారణలో సాధించిన పురోగతి, నేరస్తులపై తీసుకుంటున్న చర్యలు, వారెంట్ల అమలుపై అధికారులు ద్వారా వివరాలు తెలుసుకున్నారు.

డిఐజి. ఫిర్యాదులు పరిష్కరించాలి

రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పర్యవేక్షణ, శాంతిభద్రతలకు భంగం కలిగించే అంశాలపై ప్రత్యేకంగా డీజీపీ చర్చించారు. ప్రజల ఫిర్యాదులను సకాలంలో స్వీకరించి, పారదర్శకంగా విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి సైబర్ నేరాలను అరికట్టాలని, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు యువతలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీ సాయి చైతన్య, నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల, ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్, జగిత్యాల్ ఎస్పీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీలు, ఏసీపీలు, సీఐలు, రిజర్వ్? విభాగం అధికారులు పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# రాణించిన భారత బ్యాటర్లు.. ఇంగ్లండ్ టార్గెట్ 191

**ఇంగ్లండ్‌తో రెండో టీ20లో భారత్ భారీ స్కోరు**

**20 ఓవర్లలో 7 వికెట్లకు 190 పరుగులు చేసిన టీమిండియా**

**అర్ధశతకానికి ఒక్క పరుగు దూరంలో ఔటైన ఇషాన్ కిషన్ (49)**

**దూకుడుగా ఆడిన అభిషేక్ శర్మ (43), శ్రేయస్ అయ్యర్ (37)**

**ఇంగ్లండ్ బౌలర్లలో మూడు వికెట్లు తీసిన శామ్ కరన్**



ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టీ20 మ్యాచ్‌లో భారత బ్యాటర్లు సమష్టిగా రాణించారు. మాంచెస్టర్‌లోని ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా, నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 190 పరుగుల భారీ స్కోరు సాధించింది. దీంతో ఇంగ్లండ్ ముందు 191 పరుగుల కఠినమైన లక్ష్యాన్ని ఉంచింది.ఇన్నింగ్స్ ఆరంభం నుంచే భారత బ్యాటర్లు దూకుడు ప్రదర్శించారు. ముఖ్యంగా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ (24 బంతుల్లో 43) పవర్‌ప్లేలో బౌండరీల వర్షం కురిపించాడు. ఆ తర్వాత ఇషాన్ కిషన్ (40 బంతుల్లో 49), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (22 బంతుల్లో 37) కీలక భాగస్వామ్యం నెలకొల్పి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. అయితే, ఇషాన్ కిషన్ ఒక్క పరుగు తేడాతో అర్ధశతకాన్ని చేజార్చుకోవడం అభిమానులను నిరాశపరిచింది. మధ్యలో శివమ్ దూబే (5) విఫలమైనప్పటికీ, చివర్లో తిలక్ వర్మ (11 బంతుల్లో 24 నాటౌట్) రెండు సిక్సర్లతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో భారత స్కోరు 190 పరుగులకు చేరింది. ఇంగ్లండ్ బౌలర్లలో శామ్ కరన్ 33 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టి భారత్ జోరుకు కొంత కళ్లెం వేశాడు. జోఫ్రా ఆర్చర్, విల్ జాక్స్, లియామ్ డాసన్ తలో వికెట్ దక్కించుకున్నారు. ఈ మ్యాచ్ తో అంతర్జాతీయ క్రికెట్ లో అరంగేట్రం చేసిన యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ 10 బంతుల్లో 14 పరుగులు చేసి అవుటయ్యాడు. సూర్యవంశీ స్కోరులో రెండు భారీ సిక్సులున్నాయి. వాటిలో ఆర్చర్ బౌలింగ్ లో లెగ్ సైడ్ కొట్టిన సిక్సర్ ఇన్నింగ్స్ కే హైలైట్ గా నిలిచింది. అయితే, పార్ట్ టైమ్ స్పిన్నర్ విల్ జాక్స్ బౌలింగ్ లో ముందుకొచ్చి ఆడబోయిన సూర్యవంశీ స్టంపౌట్ అయ్యాడు.

# అదరగొట్టిన కెప్టెన్ మిలింద్.. ప్లే ఆఫ్ రేసులో దూసుకెళ్లిన ఖమ్మం

**టీజీ20 లీగ్‌లో రంగారెడ్డి రైజర్స్‌పై ఖమ్మం ఏసెస్ 5 వికెట్ల తేడాతో గెలుపు**

**కెప్టెన్ సీవీ మిలింద్ ఆలౌరౌండ్ ప్రదర్శన**

**ప్లే ఆఫ్ ఆశలను మరింత పటిష్టం చేసుకున్న ఖమ్మం ఏసెస్**

**17 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించిన ఖమ్మం**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో జరుగుతున్న టీజీ20 లీగ్‌లో అన్విత ఖమ్మం ఏసెస్ తమ ప్లే ఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. శనివారం రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో రంగారెడ్డి రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో ఖమ్మం జట్టు ఘన విజయం సాధించింది. కెప్టెన్ సీవీ మిలింద్ అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శనతో జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించాడు. ఈ విజయంతో ఖమ్మం ఏసెస్ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన రంగారెడ్డి రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. ఖమ్మం బౌలర్లలో కెప్టెన్ మిలింద్ 34 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టగా, హర్షిత్ సాయి, వేద్ రెడ్డి చెరో రెండు వికెట్లు తీశారు. రైజర్స్ జట్టులో జ్ఞాన ప్రకాశ్ రెడ్డి (25 బంతుల్లో 36), ఆదిత్య జవ్వాజి (37 బంతుల్లో 43) రాణించినప్పటికీ, డెత్ ఓవర్లలో బ్యాటర్లు నెమ్మదిగా ఆడటంతో ఆ జట్టు ఆశించిన స్కోరును సాధించలేకపోయింది. అనంతరం 148 పరుగుల లక్ష్యంతో ఛేదన ప్రారంభించిన ఖమ్మం ఏసెస్ పవర్‌ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే, వైస్ కెప్టెన్ హిమతేజ కొడిమెల (28 బంతుల్లో 45), మికిల్ జైస్వాల్ మధ్య నెలకొన్న 72 పరుగుల భాగస్వామ్యం జట్టును ఆదుకుంది. వర్షం కారణంగా ఆట నిలిచినప్పటికీ, ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ మిలింద్ 21 బంతుల్లో 29 పరుగులతో అజేయంగా నిలిచి, మరో 17 బంతులు మిగిలి ఉండగానే జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఈ గెలుపుతో ఏసెస్ జట్టు ప్లే ఆఫ్ అవకాశాలు మరింత మెరుగుపడ్డాయి.




# 15 ఏళ్లకే టీమిండియాలోకి... సచిన్ రికార్డు బద్దలుకొట్టిన వైభవ్ సూర్యవంశీ



భారత క్రికెట్‌లో సరికొత్త చరిత్ర ఆవిష్కృతమైంది. దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ రికార్డును బద్దలు కొడుతూ, కేవలం 15 ఏళ్ల వయసులోనే వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. దీంతో, భారత్ తరఫున అత్యంత పిన్న వయస్కుడైన క్రికెటర్‌గా వైభవ్ అరుదైన ఘనత సాధించాడు. ఇంగ్లండ్‌తో మాంచెస్టర్ వేదికగా జరుగుతున్న రెండో టీ20 మ్యాచ్‌లో అతనికి తుది జట్టులో చోటు దక్కింది. సచిన్ 16 సంవత్సరాలు 205 రోజుల వయసులో అంతర్జాతీయ క్రికెట్ గడప తొక్కాడు. ఇప్పుడు వైభవ్ సూర్యవంశీ 15 సంవత్సరాలు 99 రోజుల వయసులో అంతర్జాతీయ క్రికెట్ లో కాలుమోపాడు. ఇక నేటి మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మరో ఆలోచన లేకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. జట్టులో ఒకే ఒక్క మార్పు చేసినట్లు ప్రకటించాడు. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ స్థానంలో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని జట్టులోకి తీసుకున్నారు. తిలక్ వర్మ అతడికి టీమిండియా క్యాప్ అందించాడు. వైభవ్ ఎంపికపై కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ ప్రశంసలు కురిపించాడు. "వైభవ్ ఒత్తిడిని ఏమాత్రం తీసుకోని నిర్భయమైన ఆటగాడు. గత కొన్ని నెలలుగా అతను చూపిస్తున్న ప్రతిభ అద్భుతం. జట్టులో స్థానానికి అతను పూర్తిగా అర్హుడు. నెట్స్‌లో అతను సీనియర్ బౌలర్లను ఎదుర్కొనే విధానమే అతని సత్తాకు నిదర్శనం" అని అయ్యర్ వివరించాడు.మరోవైపు, ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ మాట్లాడుతూ.. తాము కూడా టాస్ గెలిస్తే బ్యాటింగ్ ఎంచుకునేవాళ్లమని చెప్పాడు. యువ ఆటగాడు వైభవ్ గురించి తాము కొంత హోంవర్క్ చేశామని పేర్కొనడం గమనార్హం. ఇంగ్లండ్ జట్టులోకి స్టార్ బౌలర్లు జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్ తిరిగి వచ్చారు.

**ఇరు జట్ల వివరాలు:**

భారత్ వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ, శివమ్ దూబే, హర్షిత్ రాణా, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి.

**ఇంగ్లండ్**


ఫిలిప్ సాల్ట్, జోస్ బట్లర్ (వికెట్ కీపర్), హ్యారీ బ్రూక్ (కెప్టెన్), జాకబ్ బెథెల్, టామ్ బాంటన్, సామ్ కరన్, విల్ జాక్స్, లియామ్ డాసన్, అదిల్ రషీద్, జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్.

# దేశమా? కావ్య మారన్ జట్టా?.. పాక్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ సందిగ్ధత!

పాకిస్థాన్ మిస్టరీ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ తీవ్ర సందిగ్ధంలో చిక్కుకున్నాడు. దేశం తరఫున ఆడాలా? లేక భారీ మొత్తానికి కాంట్రాక్ట్ కుదుర్చుకున్న ఫ్రాంచైజీ లీగ్‌లో పాల్గొనాలా? అనే క్లిష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నాడు. ఒకవైపు పాకిస్థాన్ జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించే అవకాశం, మరోవైపు భారత యజమాని ఆధ్వర్యంలోని జట్టుతో ఉన్న ఆర్థిక ఒప్పందం అతడిని గందరగోళంలో పడేశాయి.

**కావ్య మారన్ నిర్ణయంతోనే అసలు సమస్య**

గతంలో 'ది హండ్రెడ్' వేలంలో కావ్య మారన్ పాకిస్థాన్ ఆటగాడైన అబ్రార్‌ను కొనుగోలు చేయడం పెద్ద వివాదానికి దారితీసింది. 2008 ముంబై దాడుల తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక క్రికెట్ సంబంధాలు తెగిపోయాయి. ఐపీఎల్‌లో కూడా పాక్ ఆటగాళ్లను ఆడించడం లేదు. ఈ నేపథ్యంలో ఒక భారత యజమాని పాక్ ఆటగాడిని, అదీ భారీ ధరకు కొనడంపై సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. కావ్య మారన్ జాతీయ భావాలను విస్మరించారని విమర్శలు వచ్చాయి.అయితే, ఇంగ్లండ్ మరియు వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) 'ది హండ్రెడ్' లీగ్‌లో ఏ దేశ ఆటగాళ్లపైనా వివక్ష చూపకూడదని కఠిన నిబంధన విధించింది. ఈ నిబంధన కారణంగానే భారత ఓనర్లు సైతం పాక్ ఆటగాళ్లను వేలంలో పరిగణనలోకి తీసుకోవాల్సి వచ్చింది. ఇంత వ్యతిరేకతను తట్టుకొని కావ్య మారన్ అతడిని కొనుగోలు చేసినందున, అబ్రార్ కచ్చితంగా లీగ్‌లో ఆడాలని అతని ఏజెంట్ వర్గాలు భావిస్తున్నాయి.మరోవైపు వెస్టిండీస్ బ్యాటర్లను ఎదుర్కోవడానికి అబ్రార్ లాంటి లెగ్ స్పిన్నర్ జట్టుకు అవసరమని పాక్ సెలక్టర్లు భావిస్తున్నారు. సోమవారం పాకిస్థాన్ టెస్టు జట్టును ప్రకటించనున్నారు. ఆ జట్టులో అబ్రార్‌కు చోటు దక్కితే, 'ది హండ్రెడ్' లీగ్ ఆడేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) అతనికి నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) ఇస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. దీంతో అబ్రార్ భవిష్యత్తు ఇప్పుడు పీసీబీ చేతుల్లో ఉంది.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## తల్లి కావడానికి ముందు సమంత మరో కీలక ప్రకటన!



స్టార్ హీరోయిన్ సమంత వ్యక్తిగత జీవితంలో తల్లి కావడానికి సిద్ధమవుతూనే.. కెరీర్‌లో మరో కీలక అడుగు వేసింది. ఇటీవల తన ప్రెగ్నెన్సీని ప్రకటించిన ఆమె.. ప్రముఖ ఓటీటీ వేదిక సోనీ లివ్‌తో కొత్త భాగస్వామ్యాన్ని ప్రారంభించింది.సోనీ లివ్ తమిళ్‌తో కలిసి ఓ కొత్త ప్రాజెక్ట్‌ను సమంత ప్రకటించింది. అయితే ఇందులో ఆమె నటిస్తారా? నిర్మాతగా వ్యవహరిస్తారా? అనే విషయాలపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. సినీ వర్గాల సమాచారం ప్రకారం రెండు బాధ్యతలూ ఆమె చేపట్టే అవకాశం ఉంది.ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ.. “ఈ ఏడాది మార్పులను స్వీకరించడం, కొత్త ఆరంభాలను ఆహ్వానించడం నేర్పింది. సోనీ లివ్ తమిళ్‌తో ఈ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఎంతో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌పై పనిచేస్తున్నాం. త్వరలోనే అందరితో పంచుకుంటాను” అని వెల్లడించింది.ఇక వ్యక్తిగత జీవితంలో సమంత, దర్శకుడు రాజ్ నిడిమోరు తమ తొలి బిడ్డకు స్వాగతం పలకనున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ‘మా ఇంటి బంగారం’ సినిమా థ్యాంక్స్ మీట్‌లో ఆమె తాను గర్భవతిని అని అధికారికంగా ప్రకటించింది.“కొంతకాలం విరామం తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పుడు మెటర్నిటీ లీవ్‌లోకి వెళ్తున్నాను. చాలా ఆనందంగా ఉంది. చిన్న గ్యాప్ తర్వాత మళ్లీ వస్తాను” అని సమంత తెలిపారు. ఇటీవల సోషల్ మీడియాలో బేబీ బంప్‌తో దిగిన ఫొటోను పంచుకున్న ఆమె.. “నా సిక్స్‌ప్యాక్... మళ్లీ కలుద్దాం” అంటూ సరదాగా క్యాప్షన్ ఇచ్చారు.ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి.

## సినిమా వాళ్లకు అదొక పెద్ద జబ్బు: రామ్ గోపాల్ వర్మ

**ఇండస్ట్రీలో సృజనాత్మకత పడిపోయిందన్న వర్మ**

**కథలను నమ్మి సినిమాలు తీయడం మానేశారని విమర్శ**

**వసూళ్లు, మార్కెట్ లెక్కల కోసం పరిగెడుతున్నారన్న వర్మ**

కథల ఎంపికలో నేటి తరం దర్శకులు, రచయితలు అనుసరిస్తున్న తీరుపై సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. చిత్ర పరిశ్రమలోని సృజనాత్మకత ఏ స్థాయికి పడిపోయిందో వివరిస్తూ ఆయన సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది.ప్రస్తుతం చిత్రసీమ ఒక విచిత్రమైన మానసిక రోగంతో బాధపడుతోందని వర్మ వ్యాఖ్యానించారు. మేకర్స్ తమకు నచ్చిన వైవిధ్యమైన కథలను నమ్మి సినిమాలు తీయడం ఎప్పుడో పక్కనబెట్టేశారని ఆరోపించారు. జనాలు థియేటర్లలో ఏం చూడాలనుకుంటున్నారో ముందే ఊహించుకుని, దానికి తగ్గట్టు రొటీన్ కథలను వండటమే ఇండస్ట్రీకి అతిపెద్ద శాపమని దుయ్యబట్టారు.బాక్సాఫీస్ వసూళ్లు, మార్కెట్ లెక్కల కోసమే నేటి తరం నిర్మాతలు, దర్శకులు పరిగెడుతున్నారని... ఈ వ్యాపార ధోరణి వల్ల సినిమాల్లో సహజత్వం పూర్తిగా లోపించిందని ఆర్జీవీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకుల నాడి పట్టుకుంటామనే భ్రమలో... కథకు ఏమాత్రం సంబంధం లేకపోయినా ఫైట్లు, డ్యూయెట్లు, రొటీన్ లవ్ ట్రాక్‌ల వంటి కమర్షియల్ హంగులను బలవంతంగా చొప్పించి సినిమా అసలు ఉద్దేశాన్నే పాడుచేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.





## లోకేశ్ కనగరాజ్ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన రెజీనా!

కోలీవుడ్‌లో హిట్ డైరెక్టర్‌గా గుర్తింపు సాధించిన లోకేశ్ కనగరాజ్ ఇప్పుడు నిర్మాతగా మరో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించబోతున్నారు. ‘ఖైదీ’, ‘విక్రమ్’, ‘కూలీ’, ‘లియో’ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో దర్శకుడిగా సత్తా చాటిన లోకేశ్... హీరోగా ‘డీసీ’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. అయితే, ఇప్పుడు ఆయన నిర్మాతగా ఓ లేడీ ఓరియెంటెడ్ చిత్రానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. విశాల్ వెంకట్ దర్శకత్వం వహించనున్న ఈ చిత్రంలో రెజీనా కసాండ్రా ప్రధాన పాత్రలో నటించబోతోందట. స్క్రిప్ట్ వర్క్ ఇప్పటికే పూర్తయిందని, సినిమా షూటింగ్ కూడా త్వరలోనే ప్రారంభమయ్యే అవకాశం ఉందని, అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుందని చెబుతున్నారు. లోకేశ్ కనగరాజ్ ‘డీసీ’ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నప్పటికీ, తన తదుపరి ప్రాజెక్టులపై కూడా ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. డైరెక్టర్‌గా, హీరోగా మాత్రమే కాకుండా నిర్మాతగా కూడా సినిమా ఇండస్ట్రీలో తన ముద్ర వేసేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. ఈ లేడీ ఓరియెంటెడ్ చిత్రం ద్వారా రెజీనా కసాండ్రా మరో మంచి అవకాశం కొట్టేసిందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.


## అభ్యంతరకర కంటెంట్‌కు వ్యతిరేకంగా కోర్టును ఆశ్రయించిన ప్రీతి జింతా

**ఇంటర్నెట్‌లో సర్క్యులేట్ అవుతున్న ప్రీతి జింతా మార్ఫింగ్ కంటెంట్**

**అభ్యంతరకర కంటెంట్‌ను తొలగించాలంటూ బాంబే హైకోర్టులో ప్రీతి పిటిషన్**

**ప్రతివాదులుగా గూగుల్, మెటా వంటి దిగ్గజాలు**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో సృష్టించిన డీప్‌ఫేక్ చిత్రాలు, మార్ఫింగ్ చేసిన అసభ్యకర కంటెంట్‌కు వ్యతిరేకంగా బాలీవుడ్ నటి ప్రీతి జింతా బాంబే హైకోర్టును ఆశ్రయించింది. ఇంటర్నెట్‌లో సర్క్యులేట్ అవుతున్న ఈ అభ్యంతరకర కంటెంట్‌ను తక్షణమే తొలగించేలా అత్యవసర ఆదేశాలు ఇవ్వాలని ఆమె న్యాయస్థానాన్ని కోరింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. వెబ్‌సైట్ల నుంచి ఇలాంటి తప్పుడు కంటెంట్‌ను తొలగించడానికి ఒక ఆచరణాత్మక విధానాన్ని (ప్రాక్టికల్ ప్రోటోకాల్) రూపొందించాలని ఆదేశించింది.ప్రీతి జింతా దాఖలు చేసిన ఈ వ్యాజ్యంలో గూగుల్, మెటా వంటి దిగ్గజాలతో పాటు డొమైన్ నేమ్ రిజిస్ట్రార్లను ప్రతివాదులుగా చేర్చారు. నటి తరపు సీనియర్ న్యాయవాది వెంకటేశ్ ధోండ్ వాదనలు వినిపిస్తూ.. రోజురోజుకూ ఈ ఏఐ డీప్‌ఫేక్ చిత్రాల నాణ్యత పెరుగుతోందని, కొన్ని చిత్రాలు నిజమే అనిపించేలా ఉంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బాధితురాలి గౌరవానికి భంగం కలగకుండా ఆ లింకులను వెంటనే తొలగించాలని కోరారు. గూగుల్, మెటా సంస్థల న్యాయవాదులు స్పందిస్తూ.. వివాదాస్పద లింకులను తొలగించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే సాధారణ చట్టబద్ధమైన కంటెంట్‌ను ముందస్తుగా అడ్డుకోవాలనే కఠిన నిబంధనలను విధించవద్దని అభ్యర్థించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. సాధారణ వినియోగదారుల కంటెంట్‌కు ఇబ్బంది లేకుండా, కేవలం అభ్యంతరకర లింకులను మాత్రమే వేగంగా తొలగించేలా ప్రోటోకాల్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కేసు తదుపరి విచారణను కోర్టు ఈ నెల 6కు వాయిదా వేసింది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com